01ATP19F_01ATP19F.qxd 19-09-2023 PM 11:56 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 20 సెప్టెంబర్ 2023 పేజీలు : 04

ప్రత్యేక ఓటర్లు జాబితా సవరణపై వీడియోకాన్ఫరెన్స్

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్‌ఒ, అధికారులు

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని వీసి హాల్‌లో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ , డిఆర్‌ఒ గాయత్రిదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2024లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుండి అనర్హుల ఓటర్లకు సంబంధించి 56,874 ఫిర్యాదులు రాగా, ఫిర్యాదులకు సంబంధించి పరిశీలన పూర్తి చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదులు మళ్లీ పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు అందించిన ఫిర్యాదుల్లో డెత్ కేసులకు సంబంధించి 20,993 కేసులకు సంబంధించి పరిశీలన పూర్తి చేశామన్నారు. ఆయా క్లెయిమ్స్‌లకు సంబంధించి ఫామ్‌లను సేకరించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం జరిగిందని, పెండింగ్ వున్న అప్‌డేట్ ప్రక్రియను సెప్టెంబర్ నెలాఖరులోగా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. శాశ్వతంగా షిఫ్ట్ అయిన ఓటర్ల జాబితాను కూడా పరిశీలన చేశామన్నారు. అలాగే ఫారం-6,7,8లకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా పరిశీలనను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటింటి సర్వే పూర్తి స్థాయిలో పూర్తి చేశామని, ఆనమోలిన్ ఎంట్రీలు కూడా పరిశీలన చేస్తున్నామన్నారు. పోలింగ్‌స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియకు సంబంధించి ప్రతిపాదనలు రావడం జరిగిందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఈఆర్‌ఒ స్థాయిలో ఈ నెల 19వతేదీన సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 20వతేదీన జిల్లా ఎన్నికల అధికారితో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎపిక్ కార్డుల జనరేషన్‌కు సంబంధించి మొదటి, రెండవ దశల్లో ఎలాంటి సమస్యలు లేవని, మూడో దశలో వున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు అందించిన ఫిర్యాదులపై హౌస్ నెంబర్ వారిగా పరిశీలన చేయాలని ఆదేశించారు. మళ్లీ పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో ఆర్డీఒలు మధుసూదన్, నిశాంత్‌రెడ్డి, రవీంద్ర, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ డిప్యూటి కలెక్టర్ సుధారాణి, డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, ఈఆర్‌ఒలు వెంకటేశ్వర్లు, శంకరయ్య, హౌసింగ్ పిడి కేశవనాయుడు, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకదాసు, ఎన్నిలక విభాగం సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, ఈడిటిలు పాల్గొన్నారు.

నిర్దేశిత లక్ష్యాలను వేగవంతం చేయండి

- విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి నిర్దేశిత లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సూచించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో డిఆర్‌ఓ కొండయ్యతో కలసి వ్యవసాయ శాఖ, జగనన్న ఆరోగ్య సురక్ష, జగనన్నకు చెబుదాం, స్పందన, నాడు-నేడు, జగనన్న పాలవెల్లువ, హౌసింగ్ ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీ, స్వమిత్వ, గ్రామ వార్డు సచివాలయాలు, ఐసిడిఎస్ పనితీరు తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సుమారు మూడు గంటల పాటు సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రధాన్యత భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూరత చేయాలని, పిఎం కిసాన్, ఆధార్ ఈకెవైసిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు పూర్తి కాబడిన సచివాలయాలు, ఆర్‌బికెలు, విలేజ్ క్లీనిక్ భవనాలు ఆయా శాఖలకు అప్పగించాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత పెండింగ్‌లో ఉన్న వాటిని సత్వరమే పూర్తిచేయాలని, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ తదితర శాఖలలో పెండింగ్‌లో ఉన్న స్పందన అర్జీలను బయాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్ళకుండా పరిష్కరించాలని ఆదేశించారు. వ్యవసాయానికి సంబంధించి పిఎం కిసాన్ ఆధార్ ఈ కెవైసి ప్రక్రియలను వ్యవసాయ అసిస్టెంట్లచే పూర్తి చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 30న జగనన్న ఆరోగ్యసురక్ష ప్రారంభమౌతున్నందున సంబంధిత అధికారులు సమన్వయంతో షెడ్యూల్ ప్రకారం ప్రజలకు వైద్య శిబిరాలు ఏర్పాటుకు సంబంధించిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఎఎన్ఎంలు, సిహెచ్‌ఓలు గడపగడపకు వెళ్ళి వైద్యసేవలు అవసరమైన వారిని గుర్తించి వైద్యశిబిరాలకు తరలించాల్సి ఉంటుందని, వాలంటీర్లు ప్రతి ఇంటిలో కనీసం ఒక్కరికైనా ఆరోగ్యశ్రీ సిటిజన్ యాప్ డౌన్‌లోడ్ చేసే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైన జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లో బరువు తక్కువ స్టంటెడ్ పిల్లందరికీ అక్టోబర్ 1 తేదినే బరువు తీసి గుర్తించాలన్నారు. జిల్లాలోని పలువురు ఎంపిడిఓలు, సిడిపిఓలు, మున్సిపల్ కమీషనర్లు లక్ష్యసాధనలో భాగంగా పురోగతి సరిగా లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బత్తలపల్లి, సోమందేపల్లిల సిడిపిఓల పనితీరు మెరుగు పరుచుకోవాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇదివరకు షోకాజ్ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకున్నామని, చివరి హెచ్చరిక చేస్తూ లక్ష్యసాధనలో పురోగతి లేకుంటే సస్పెండ్ చేయుటకు వెనుకాడబోమన్నారు. అనంతరం ఆయా శాఖలకు సంబంధించిన అనేక అంశాలను పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందజేశారు.

అయ్యా.. శ్రీ నెట్టికంటయ్యా .. కంచే చేను మేసిందయ్యా...

ఆలయ హుండీల ఆదాయంలో కానుకలకు " భద్రత కరువు " స్వామీ....
- పోలీసుల చొరవతో పట్టుబడ్డ సెక్యురిటీ గార్డు
- ఆలశ్యంగా పోలీసులకు ఫిర్యాదు.. దేవస్థానం అధికారుల తీరుపై అనుమానాలు
- నిందితుడి నుండి లక్షలాదిగా బేరసారాలుగా అధికారుల తీరంటూ ఆరోపణలు..?
- దేవస్థానం కార్యాలయంలో పలువురు ఫెవికాల్ వీరులు... అవినీతితో ఎసిబికి పట్టుబడిన వైనంలోని వారికే విధుల నిర్వహణ భాధ్యతలు సబబేనా...

గుంతకల్లు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో అధికారుల విధుల తీరులో " కంచె చేను మేసింది " అన్న విదంగా అభద్రతలకు నిలయంగా భక్తాదులు తమ మ్రొక్కుబడులతో సమర్పించుకుంటున్న కానుకలకు " భద్రత కరువు "గా ఉండటమేంటి స్వామీ అంటూ భక్తాదులు బహిరంగంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానంలో భక్తాదుల కానుకల రూపంలో చెల్లింపుగా ఉన్న శ్రీవారి ఆదాయం నెలవుగా ఉన్న పలు హుండీల ఏర్పాటులో " భద్రత కరువు " అన్న సత్యంను కసాపురం పోలీసు అధికారుల చొరవతో ఆలశ్యంగా వెలుగుచూసింది. దేవస్థానంలో " కంచె చేను మేసిన " వైనంగా దాదాపు రెండు పదుల యేళ్లకు పైగా ఒప్పంద కాంట్రాక్టర్ విధులను నిర్వహిస్తున్న సెక్యురిటీ గార్డు కృష్ణారెడ్డి తన చేతివాటం ప్రదర్శన తీరులో హుండీలో భక్తాదులు సమర్పించుకున్న కానుకల చోరీ విషయం సిసి కెమెరాల ద్వారా తేటతెల్లమైంది. సదరు చోరీ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంలో పలువురు స్థానికులుతో పాటు పలు సంఘాల శ్రేణులు ప్రశ్నించడంతో ఆలశ్యంగా సోమవారం రాత్రి దాదాపు 8గంటల నుండి 9గంటల నడుమ పోలీసులకు ఫిర్యాదు చేసిన వైనంలో అధికారుల తీరుపై పలు అనుమానాలకు తావిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా మంగళవారం కసాపురం పోలీసు అధికారులు దేవస్థానంకు చేరుకుని సంఘటనపై దర్యాప్తులో భాగంగా ఓ సెక్యురిటీ సిబ్బంది ఇరువురిని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు విశ్వసనీయ సమాచారం. గత శనివారం రాత్రి ఆలయంకు తాళాలు వేసుకున్న ఆలయ అర్చకులు ఆదివారం తెల్లవారుజామున దాదాపు 3గంటల సమయంలో ఆలయం తాళాల కోసం దేవస్థానం ఏర్పాటుచేసిన సెక్యురిటీ గార్డు

మిగతా 4

మహిళా రిజర్వేషన్ బిల్లుతో మహిళా అభ్యర్థుల్లో కొత్త ఉత్సాహం



అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు 33 శాతం అమలు చేయాలని ప్రతిపాదిస్తూ మంగళవారం దేశ పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేవ పెట్టడం చర్చనీయాంశంగా మారింది. బుధవారం లోక్ సభలో, గురువారం రాజ్య సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభ, రాజ్య సభలో పాసైతే.. రాబోయే లోక్‌సభ, శాసన సభ ఎన్నికల్లో బిల్లులను అమలు చేసే అవకాశం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లును వచ్చే శాసన సభ, లోక్‌సభ ఎన్నికల్లోనే అమలు చేస్తారా లేక మళ్లీ వచ్చే ఎన్నికల్లో అమలు చేస్తారా అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. వచ్చే శాసనసభ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాల్లో ఆరు సీట్లు మహిళలకు కేటాయించే అవకాశం ఉంది. జిల్లాలోని 14 స్థానాల్లో రెండు లోక్ సభ స్థానాల్లో ఏ స్థానాలు మహిళలకు కేటాయిస్తారో, ఏ స్థానాల్లో మహిళ ఓటర్లు ఎక్కువ ఉన్నారో అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లోనూ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆందోళన పుట్టిస్తోంది. తమ సీట్లకే మహిళలు ఎసరు పెడతారోనన్నది పలువురు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు తెగ టెన్షన్ పడుతున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 స్థానాల్లో కొన్ని శాసనసభ స్థానాల్లో ఇప్పటికే మహిళా నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. ప్రధానంగా టీడీపీ, వైసీపీల్లో టికెట్లు ఆశించే మహిళా నేతలు ఎక్కువగా ఉన్నారు. గుంతకల్లు శాసనసభ స్థానం మహిళలకు రిజర్వు అయితే వైసీపీ తరుపున సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి కుమార్తె నైరుతిరెడ్డి వైసీపీ తరుపున టికెట్టు ఆశించే అవకాశం ఉంది. నైరుతిరెడ్డి ఇప్పటికే మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఉన్నారు. ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత కూడా గుంతకల్లు టికెట్టు ఆశించే అవకాశం ఉంది. టీడీపీ తరుపున గుంతకల్లు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్ సోదరుని కుమారుడు పవన్‌కుమార్‌గౌడ్ సతీమణి పేరును ప్రతిపాదించే అవకాశం ఉంది. టిడిపి సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి సతీమణి మమతారెడ్డి కూడా గుతకల్లు టీడీపీ టికెట్టుకు ఆశించే అవకాశం ఉంది. మమతారెడ్డి ఇప్పటికే పామిడిలో కార్పన్ ఫ్యాక్టరినీ నిర్వహిస్తోంది. శింగనమల శాసనసభ స్థానానికి వైసీపీ తరుపున సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికే టికెట్టు వచ్చే అవకాశం ఉంది, టిడిపి తరుపున బండారు శ్రావణిశ్రీ టికెట్టు ఆశిస్తోంది. అదే విధంగా జిల్లాలోని ఇతర నియోజకవర్గాలు కూడా మహిళలకు కేటాయిస్తే ఆయా నియోజకవర్గాల్లో పలువురు మహిళా అభ్యర్థులు బరిలో నిలిచే అవకాశం ఉంది. ఇందులో భాగంగా రాయదుర్గం శాసనసభ స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సతీమణి కాపుభారతి వైసిపి టికెట్టు ఆశించే అవకాశం ఉంది. ఇప్పటికే కాపు భారతి రెడ్‌క్రాస్ సొసైటీ సంస్థలో చురుగ్గా పని చేస్తోంది. అదే విధంగా కళ్యాణదుర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్ రాబోయే ఎన్నికల్లో వైసీపీ తరుపున కళ్యాణదుర్గం నుంచి హిందూపురం లోక్ సభ నుంచి పోటీ చేసే అవకాశం ఉంది. కళ్యాణదుర్గం స్తానం నుంచి వైసీపీ తరుపున దివంగత మాజీ మంత్రి లక్ష్మిదేవమ్మ కోడలు చందన శివాజీ కూడా వైసీపీ తరుపున టికెట్టు ఆశించే అవకాశం ఉంది. కళ్యాణదుర్గం స్థానం నుంచి టిడిపి తరుపున మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి కోడలు ఉన్నం వరలక్ష్మి టికెట్టు ఆశించే అవకాశం ఉంది. హిందూపురం శాసనసభ స్థానం నుంచి వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దీపిక ఆ పార్టీ తరుపున ఎన్నికల బరిలో దిగే అవకాశం. కనిపిస్తోంది. హిందూపురం శాసనసభ స్థానాన్ని మహిళలకు కేటాయిస్తే సినీ నటుడు బాలకృష్ణ సతీమణి వసుంధర టీడీపీ తరుపున అక్కడ బరిలో నిలిచే అవకాశం ఉంది. ఇప్పటికే గత ఎన్నికల్లో వసుంధర ఎన్నికలప్రచారం కూడా నిర్వహించారు. పెనుకొండ శాసనసభ స్థానం నుంచి టిడిపి తరుపున మాజీ మంత్రి యస్.రామచంద్రారెడ్డి కుమార్తె సబిత టిడిపి తరుపున టికెట్టు ఆశిస్తోంది. దివంగత మద్దెల చెరువు సూర్యనారాయణరెడ్డి సతీమణి గంగుల భానుమతి, ఎస్‌వి యూనివర్సిటీ పాలక మండలి మెంబర్ తోపుదుర్తి నయనతారెడ్డిలు పెనుకొండ శాసనసభ స్థానం వైసీపీ టికెట్టును ఆశించే అవకాశం ఉంది. ఎంఎల్‌సి బోయ మంగమ్మ పెనుకొండ శాసన సభ స్థానం, హిందూపురం లోక్‌సభ స్థానంకు వైసీపీ తరపున పేరు పరిశీలించే అవకాశముంది. శమాజీ మంత్రి పరిటాల సునీత, రాప్తాడు, ధర్మవరం, పెనుకొండ శాసనసభ స్థానం టికెట్లను ఆశించే అవకాశం ఉంది. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కోడలు పల్లె సింధూర పుట్టపర్తి టిడిపి శాసనసభ స్థానం కెట్టుకు ప్రతిపాదించే అవకాశం ఉంది. కదిరి శాసనసభ స్థానానికి టిడిపి తరుపున మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి యశోధమ్మను బరిలో దింపే అవకాశం ఉంది. హిందూపురం ఎంపి స్థానానికి వైసీపీ తరుపున ఎంపి గోరంట్ల మాధవ్ సతీమణి పేరుతోపాటు మంత్రి ఉషాశ్రీ చరణ్ పేరు కూడా వినిపిస్తోంది. హిందూపురం స్థానానికి వైసీపీ తరుపున పెనుకొండ సిట్టింగ్ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ పేరు బలంగా వినిపిస్తున్నప్పటికీ హిందూపురం లోక్ సభ స్థానానికి మహిళలకు కేటాయిస్తే ఈ పేర్లను పరిశీలించే అవకాశం ఉంది. అనంతపురం లోక్ సభ స్థానానికి మహిళలకు కేటాయిస్తే వైసీపీ తరుపున జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేరును ప్రతిపాదించే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. ఏది ఏమైనా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాల్లో ఏఏ అసెంబ్లీ స్థానాలు మహిళలకు కేటాయిస్తారో అన్నది స్పష్టత రావాల్సి ఉంది. మహిళలకు కేటాయించిన తర్వాతే రెండు పార్టీల్లో ఎత్తుకు పై ఎత్తులు వేసే అవకాశం ఉంది.

జగన్‌మోహన్‌రెడ్డి నువ్వెంత.. నీ బ్రతుకెంత..

- మహా మహులు బంగాళాకాతంలో కలిసిపోయారు - ఎన్ని అక్రమ కేసులు బనాయించినా .. పోరాటం మా జన్మహక్కు
- చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారు - టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట, ఉమ్మడి జిల్లా టిడిపి నేతలు

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న కందికుంట, ఉమ్మడి జిల్లా నేతలు

కదిరి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

జగన్.. మీరు నిజాయితీ పరుడు అయితే.. చంద్రబాబు నిజంగా తప్పు చేసినట్లు గ్రహించినట్లేతే ప్రజలు గొంతను నొక్కే కార్యక్రమం చేయవద్దని ఇలాంటి కార్యక్రమాలు చేసిన మహా మహులు బంగాళా ఖాతంలో కలిసిపోయారని, నువ్వెంత నీ బ్రతుకెంత అని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్యమంత్రి వైఎస్ జ గన్‌మోహన్‌రెడ్డిపై విరుచుకు పడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయనకు మద్దతుగా ఉమ్మడి జిల్లా టీడీపీ నేతలు మంగళవారం కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా దర్గాలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం జీ మాన్ సర్కిల్, మహాత్మా, ఇందిరా సర్కిల్, మున్సిపల్ కార్యాలయం, టవర్‌క్లాక్ మీదుగా శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి వరకు ర్యాలీ నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం మీడియాతో కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగువారు కొందరు మౌనంగా, మరికొందరు రోడ్డుపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం అడుగడుగునా పోలీసులను అడ్డం పెట్టుకుని నిరసన కార్యక్రమాలను నిలవరిస్తున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అన్ని రకాలుగా పతనం అయిందని దుయ్యబట్టారు. తొందరలోనే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బంగాళా ఖాతంలో కలిసిపోతుందని తెలిపారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన విధానం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని తెలిపారు. అనైతికంగా అరెస్టు చేయడం ప్రజలందరూ గమనించారని తెలిపారు. గతంలో స్వర్గీయ ఇందిరీగాంధీ ప్రదానిగా ఉన్నప్పుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు సీఎంగా ఉన్నప్పుడు గవర్నర్ ద్వారా ఆయనను భర్తరఫ్ చేశారని, ఆ రోజున ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డుపైకి తరలి వచ్చి ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా ఏ రకంగా నిరసన వ్యక్తం చేసి ఎన్టీఆర్‌ని ముఖ్యమంత్రిని చేసుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ కాకుండా కాపాడుకున్నారో ఆరోజున ఇందిరాగాంధీ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుందని గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోమంత్రి అమిత్‌షాలు జగన్‌ను కట్టడి చేయాలని తెలిపారు. శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్న తమ పార్టీ శ్రేణులపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదన్నారు. ప్రాథమిక హక్కులను వైకాపా సర్కార్ కాలరాస్తోందని ఆరోపించారు. చంద్రబాబుకు మద్దతుగా టీడీపీ శ్రేణులు, గళం విప్పడానికి రోడ్డుపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు

మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

చేస్తుంటే గ్రామస్థాయి నుంచి ఎక్కడికక్కడ అక్రమ కేసులు గృహ నిర్బంధాలను చేస్తూ భయభ్రాంతులకు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇవన్నీ ప్రాథమిక హక్కులను హరించడమే అని తెలిపారు. నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన చంద్రబాబు అరెస్టును ప్రజలు అసంహించుకుంటున్నారన్నారు. ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతును నొక్కేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజానీకం మీపై తిరగడపటానికి సిద్ధంగా ఉఆన్నరని హెచ్చరించారు. చంద్రబాబును ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశ్యంతో వైకాపా పెద్దలు ఆరాటపడుతున్నారని, వచ్చే రోజుల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని తెలిపారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించినా పోరాటం మా జన్మహక్కు అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వచ్చేరోజుల్లో ప్రజలు ఇచ్చే తీర్పు వైకాపాకు శరగతంగా మిగిలిపోతుందని తగలబోతుందని విమర్శించారు. ప్రజలందరూ వైకాపా సర్కారుపై విసిగిపోయారని, వచ్చే రోజుల్లో గుణపాటం చెప్పడానికి సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు.

నియంత పాలనను సాగనంపుదాం : మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి

రాష్ట్రంలో నియంతపాలన కొనసాగుతోందని ఈ పాలనను సాగనంపాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి ఆరోపించారు. మంగళవారం ఇక్కడ ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. చంద్రబాబును ఉద్దేశ్య పూర్వకంగా అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేసిన వ్యక్తిపై అక్రమ కేసులు బనాయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. చంద్రబాబుకు మద్దతుగా ఆయన ద్వారా లబ్దిపొందిన వారు ప్రపంచ వ్యాప్తంగా స్వచ్ఛందంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని, భగవంతుడు జగన్‌మోహన్‌రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలన్నారు. టిడిపి శ్రేణులను అడుగడుగునా ఇబ్బందులకు గురి చేస్తూ వారిపై కేసులు నమోదు చేస్తున్నారని, అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

అరాచక ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలి : మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక ప్రభుత్వాన్ని తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని మడకశిర టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి పైశాచిక ఆనందం పొందుతున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబుకు మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డుపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు .వైకాపా అరాచక ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆలం నరసనాయుడు, అంబికా లక్ష్మినారాయణ, డైమండ్ ఇర్ఫాన్, రాజేంద్రనాయుడు, మనోహర్‌నాయుడు, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒకే వార్డెన్‌కు మూడు హాస్టళ్ళ బాధ్యతలు...!

- మరి కొందరికి రెండు - అది కూడా వేర్వేరు డివిజన్లలో ఇన్‌చార్జులు
- అదనపు బాధ్యతలు తొలగించాలని వార్డెన్ల వినతి
- పట్టించుకోని ఆయా సంక్షేమ శాఖ జిల్లా ఉన్నతాధికారులు

కళ్యాణదుర్గం బిసీ హాస్టల్ వార్డెన్ అశ్వర్థ తన రెగ్యులర్ హాస్టల్‌తో పాటు అదనంగా ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న కంబదూరు ఎస్సీ, బీసీ హాస్టల్స్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ప్రస్తుత పరిస్థితుల్లో ఒక వార్డెన్ ఒక హాస్టల్‌ను పర్యవేక్షించడమే కష్టంగా మారింది. అలాంటి పరిస్థితుల్లో ఒకే వార్డెన్‌కు మూడు, రెండు హాస్టల్స్ బాధ్యతలు అప్పగించడంతో వార్డెన్లు లబోదిబోమంటున్నారు. తమకు అదనపు హాస్టల్ బాధ్యతలు తొలగించాలని పలు మార్లు ఆయా సంక్షేమ శాఖల జిల్లా ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్సీ-85, బీసీ-118, ఎస్టీ-12, మైనార్టీ-2, దివ్యాంగ-2 హాస్టల్స్ ఉన్నాయి. అందులో కళ్యాణదుర్గం ఏబీసీడబ్ల్యూవో పరిధిలోని కళ్యాణదుర్గం బీసీ హాస్టల్ వార్డెన్ అశ్వర్థకు 30 కిలో మీటర్ల దూరంలో ఉన్న కంబదూరు ఎస్సీ, బీసీ హాస్టల్స్ అదనపు బాధ్యతలు అప్పగించడంతో మొత్తం మూడు హాస్టల్స్‌ను పర్యవేక్షించాల్సి వు

కొలువుదీరిన గణనాథులు

వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథులు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో వాడవాడలా గణనాథులు కొలువుదీరారు. సోమవారం వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాలకు తొలిరోజు వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలుచోట్ల గణపతి కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా చౌడేశ్వరికాలనీలో అయోధ్య రామునిగా వినాయకుడు దర్శనమిచ్చారు. పట్టణంలోని మంగళపేటలో శ్రీసాయి వినాయక సేవాసమితి ఆధ్వర్యంలో శివుని అలంకరణలో, త్యాగరాజనగర్‌లో శ్రీవిశ్వసేన వినాయకసేవా సమితి ఆధ్వర్యంలో వినాయకుడు కొలువుదీరాడు. అదేవిధంగా నానెప్పనగర్‌లో వల్లభగణపతి పట్టణంలో 9వరోడ్డు లక్ష్మీపురంలో నందీశ్వరుని అలంకరణలో గణపతి దర్శనమిచ్చారు. పట్టణ వ్యాప్తంగా భక్తులు పెద్దసంఖ్యలో గణపతి విగ్రహాలను సందర్శించి పూజలు నిర్వహించారు.

శ్రీవీరభద్రస్వామి జయంతి ఉత్సవం

హిందూపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

శ్రీవీరభద్రస్వామి జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక మెయిన్ బజార్‌లో వున్న శ్రీబనవేశ్వరస్వామి దేవాలయంలో సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి చిత్రపటానికి పూలమాలలు వేసి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీవీరశైవసంఘం అధ్యక్షులు వీరభద్రప్ప, కోశాధికారి సంపత్, ఈశ్వరప్ప, దీపక్ పాల్గొన్నారు.

ఘనంగా గణపతి పూజలు

అగళి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అగళిలో బసవన గుడిలో ఏర్పాటు చేసిన బొజ్జగణ పయ్యకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యశాస్త్రి, వైభవ శాస్త్రిలు గణపతికి ప్రాణప్రతిష్ట చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామి విగ్రహానికి వివిధ రకాల పూలతో అలంకరించారు. ముఖ్యంగా గరిక అంటే స్వామికి ఇష్టం కావున గరికతో పూజలు నిర్వహించారు. ఏ పూజ అయినా మొదటి పూజ చేసేది గణపతికి కావున ప్రత్యేకంగా వినాయక చవితిని పురస్కరించుకుని ఈ పూజలను శాస్త్రులు వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ మండలి వారు భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. అదే విధంగా బొమ్మాసన పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకున్ని గ్రామస్తులంతా కలిసి నిమజ్జనం చేశారు. ముఖ్యంగా యువత రంగులు చల్లుకుంటూ నృత్యం చేసుకుంటే గణపతిపై పాటలు పడుకుంటూ నిమజ్జనం చేయడం గ్రామస్తులను ఆకట్టుకుంది.

ఇంటింటి ఆరోగ్య సిబ్బంది సర్వే

అగళి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఇంటింట సర్వేలో చికిత్స చేస్తున్న దృశ్యం

అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి సర్వే చేయడంతోపాటు ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని పరీక్షిస్తున్నారు. ముఖ్యంగా బిపి, షుగర్‌తోపాటు వ్యక్తిలో రక్త శాతం ఎంత ఉంది, నాణ్యతను పరిశీలిస్తున్నారు. అగళి సచివాలయ పరిధిలో ఈ పరీక్షలు పూర్తి అయిన తర్వాత పెద్దగా వ్యక్తుల్లో సమస్యల ఉంటే వాటిని ఈ నెల 30వ తేది అగళి ఉన్నత పాఠశాల ఆవరణంలో పెద్ద ఎత్తున వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహిస్తామని ఎంపిహెచ్ఎ ఫిమేల్ సుబ్బలక్ష్మి, ఎంపిహెచ్ఎ సిహెచ్ఓ శిరీష, ఆశావర్కర్లు మహాలక్ష్మి, వీణ, లక్ష్మిలు బృందంగా ఏర్పడి ఇంటింటా పరీక్షలు నిర్వహిస్తున్నారు. 30వ తేది జరిగే ఆరోగ్య శిబిరానికి హాజరై అందరూ పరీక్ష చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం జగనన్న సురక్ష కింద ఇంటింటా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

తెలుగు మహిళలు ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

మాట్లాడుతున్న జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ

పెనుకొండ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కేంద్రంలో తెలుగు మహిళలు 7వ రోజు సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ మాట్లాడుతూ.. మచ్చలేని నాయకుడిగాపేరు తెచ్చుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు చేసి తాడేపల్లి పిల్లి ఆనందపడుతున్నాడన్నారు. చంద్రబాబు విడుదలయ్యే వరకు మేం ఆయన వెంట ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారథి కుమారుడు సాయి కళ్యాణ్, తెలుగు మహిళలకు నిమ్మరసం ఇచ్చి సామూహిక నిరాహార దీక్షను విరమించారు.

అర్హులు అయినా లబ్దిదారులకు పెన్షన్ మంజూరు

మడకశిర టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

పెన్షన్‌ను పంపిణీ చేస్తున్న సుభద్ర నాగేంద్ర

అర్హులైన పేదలందరికీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పెన్షన్లుమంజూరు చేశారని కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర తెలిపారు. 17 వార్డుల కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర ఆధ్వర్యంలో వృద్ధాప్య పెన్షన్లు, డప్పుచర్మ కళాకారులూ 18 మందికి కౌన్సిలర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్‌రావు, అడ్మిన్ మల్లికార్జున, వెల్ఫేర్ ఓబుళపతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నారాయణప్ప, సచివాలయ కన్వీనర్లు గోపి, రాజశేఖర్, అంజలి, సోషల్ మడియా కన్వీనర్ నగేష్, వైకాపా నాయకులు కెంపన్న, రామచంద్ర పుట్టప్ప, మారుతి వాలెంటీర్లు పాల్గొన్నారు.

సిఎంను కలిసిన సర్పంచు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ముఖమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో ఉపేంద్రరెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సోమవారం తిరుమలలో హిందూపురం రూరల్ చలివెందుల సర్పంచు ఉపేంద్రరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమలలో స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని ఉపేంద్రరెడ్డి కలిశారు.

వాడవాడలా కొలువుదీరిన వినాయకుడు

లేపాక్షి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఎస్‌సి కాలనీలో కొలువుదీరిన వినాయకుడు

మండల కేంద్రం లేపాక్షితో పాటు సోమవారం వినాయచవితి పండుగ సందర్భంగా వాడవాడలా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్‌సి కాలనీ, వీవర్స్‌కాలనీ, బసవన్నవీధి, బిసి కాలనీ, తదితర కాలనీలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినాయకుని మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాలకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు బారులు తీరి వినాయకున్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

ఈ క్రాప్ బుకింగ్ తప్పక నమోదు చేసుకోవాలి

లేపాక్షి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని పులమతి గ్రామంలో ఆర్‌బికె సిబ్బంది ఈ క్రాప్ బుకింగ్ రికార్డులను మండల వ్యవసాయాధికారి శ్రీలత బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నమోదైన పంటను పరిశీలించారు. పంట వేసిన రైతులు ఈ క్రాప్ బుకింగ్ తప్పక నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ నెలాఖరు వరకు ఈ క్రాప్ బుకింగ్ అందుబాటులో వుంటుందని పంట వేసిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుండి లభించే వ్యవసాయ పథకాలు వర్తిస్తాయమన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే రైతు భరోసా కొరకు కొత్తగా పట్టాదార్ పాసుపుస్తకం వచ్చిన వారు మరియు ఇప్పటి వరకు రైతు భరోసా రాని రైతులు రైతు భరోసా కేంద్రాల్లో ఆర్‌బికె సిబ్బంది వద్ద నమోదు చేసుకోవాలి ఎఒ తెలిపారు.

బాబు యోగ క్షేమాలు కాంక్షిస్తూ ఉత్తరం

- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

ఉత్తరంను చూపుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజమండ్రి జైల్లో ఉన్న నేపథ్యంలో మీ వెంటే మేము ఉంటాం అంటూ మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి లేఖను రాశారు. చంద్రబాబునాయుడు యోగక్షేమాలను కాంక్షిస్తూ మీ వెంట మేముంటాం అంటూ మీరే మా ధైర్యం మీకు అండగా ఉండడమే మా యొక్క లక్ష్యం అంటూ ఆయన లేఖ రాశారు. ముఖ్యంగా ఇలాంటి అక్రమ కేసుల నుండి నీవు కడిగిన ముత్యంలా తిరిగి వస్తావని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తను రాసిన లేఖను విడుదల చేశారు.

ఉపాధిహామీ అధికారులపై పిడి చర్యలు తీసుకురననేనా..?

మడకశిర టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఎంపిడిఓ ఆఫీస్

మడకశిర నియోజకవర్గంలో ఐదు మండలాలలో ఉపాధిహామీ పథకంలో అవినీతి తారస్థాయికి చేరిన నేపథ్యంలో ఇటీవల పిడి మడకశిర మండలంలో మొత్తం 8 మందికి మెమోలు జారీ చేయడం జరిగింది. అదే విధంగా ఇతర మండలాల్లో సైతం అధికారులకు మెమోలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఇక్కడ దొరికితే దొంగ దొరక్కపోతే దొర అన్న చందంగా మారింది. ఎందుకంటే పారదర్శకతకు పాతర వేసి తమ తప్పిదాలను కప్పిపుచ్చుకుంటూ అందిన కాటికి దోచుకుంటున్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇటీవల మండలంలో ఉపాధి అధికారి చెక్ మెజర్‌మెంట్ చేయకపోగా ఉపాధి కూలీలకు వేతనాలు అందలేదు. దీంతో ఉపాధి పనులు తాత్కాలికంగా నిలిచిపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది. సదరు అధికారి నిర్లక్ష్యం వల్ల వందలాది మంది కూలీలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. సదరు అధికారి నిర్లక్ష్యం వల్ల వందలాది మందికూలీలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో జిల్లా స్థాయి అధికారి మండల స్థాయి అధికారిని మడకశిర మండలం వదిలి వెళ్లాలని హుకుం జారీ చేయడంతో దాన్ని సైతం అవకాశంగా మలచుకుని పై స్థాయి అధికారికి డబ్బులు ఇస్తే అందరూ సురక్షితంగా ఉంటామంటూ వసూల్‌కు పాల్పడడం విశేషం. అంటే చేతివాటానికి అలవాటుపడ్డ వ్యక్తి జిల్లా స్థాయి అధికారులను సైతం ఎరగా వేసి కొంత మంది వసూళ్లకు తెరతీయడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బుధవారం మడకశిర ప్రాంతంలో ఉపాధి హామీ పిడి పర్యటించనున్న నేపథ్యంలో ఈ అవినీతి అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు అన్నది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

వైభవంగా వినాయక విగ్రహాల ప్రతిష్టాపన

అమరాపురం,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త

మండల కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా సోమవారం వినియక విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం విశేష పూజా కార్యక్రమాల నడుమ జరిగింది.ఈ కారయక్రమంలో భాగంగా పాత గ్రామ పంచాయతీ కార్యలయం ముందు భాగంలో శ్రీ హిందూ మహాగణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నందు అమరాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ వాగేష్, జడ్పిటిపి స్వారక్క నరసింహమూర్తి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.అదేవిధంగా పాత పోలీస్ స్టేషన్ అవరణం నందు వరసిద్ద వినాయక ప్రతిష్టాపన కార్యక్రమానికి అమరాపురం ఎస్ఐ వెంకటేశ్వర్లు,కమిటీ సభ్యులు హజరై శాస్త్రోక్తంగా వేద పండితులు విశేష పూజల నడుమ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ వినాయక చవితి సందర్భంగా యువకులు ప్రత్యేకంగా మండపాలను ఏర్పాటు చేసి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

కేతిరెడ్డి విమర్శలు అర్థరహితం

మాట్లాడుతున్న బిజెపి నాయకులు

ధర్మవరం టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణపై స్థానిక ఎంఎల్ఎ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసిన విమర్శలు అర్థరహితమని బిజెపి నాయకులు పేర్కొన్నారు. ధర్మవరం అభివృద్ధి ప్రధాతగా ప్రశంసలు అందుకుంటున్న గోనుగుంట్లపై కేతిరెడ్డి లేనిపోని విమర్శలు చేస్తూ ప్రజలచేత చీ కొట్టించుకుంటున్నారని వారు విమర్శించారు. మంగళవారం స్థానిక గోనుగుంట్ల వ్యక్తిగత కార్యాలయంలో నాయకులు విలేకర్లతో మాట్లాడారు. తుంపర్తి పరమేష్ మాట్లాడుతూ రెండురోజుల క్రితం కేతిరెడ్డి చేసిన పసలేని విమర్శలను కొట్టిపారేశారు. 2019లో గోనుగుంట్ల పార్టీ మారిన విషయంపై వారు వివరణ ఇస్తూ గోనుగుంట్ల పార్టీ మారినప్పటికీ కార్యకర్తలతో పాటు నియోజకవర్గ ప్రజలను అన్ని విధాలా ఆదుకుంటున్న విషయం గుర్తుచేశారు. ధర్మవరం నియోజకవర్గంలో అధికారపార్టీ చేస్తున్న ఆగడాలను, దౌర్జన్యాలను అడ్డుకుంటూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు అవుతున్న విషయం ప్రజలకు తెలుసన్నారు. కేతిరెడ్డి అవినీతి, అక్రమాలు, అన్యాయాలను ప్రజల దృష్టికి తీసుకపోయి వాటిని నియంత్రించిన ఘనత గోనుగుంట్లదేనని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలపట్ల కేతిరెడ్డి చేసిన దుందుడుకుతనం అందరికీ తెలిసిందేనని తెలిపారు. ఇందులో భాగంగానే వైసిపి పట్టణ అధ్యక్షుడు గడ్డం కుళ్ళాయప్పను ముక్కుపిండి కప్పం కట్టించుకున్నందుకు ఆయన విసిగి పార్టీని, ఊరును వదలిపోయిన విషయం ప్రజలకు తెలిసిందేనన్నారు. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు అప్పుడే ఏర్పడిన వైసిపిలో చేరిన నాయకులను, కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేసింది ఎవరని ఆయన ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల పక్షాన పోరాడుతోంది కూడా గోనుగుంట్లేనని గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో నాయకులు నారాయణస్వామి, సూర్యనారాయణ రెడ్డి, అరవిందరెడ్డిలు కూడా మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

గోనుగుంట్ల ఆర్థిక సాయం

ధర్మవరం టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

శ్రీనివాసులుకు ఆర్థిక సాయం చేస్తున్న గోనుగుంట్ల

ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారిని గుర్తించి అక్కడికక్కడే ఆదుకోవడం గోనుగుంట్ల సూర్యనారాయణకు పరిపాటి.?ఇందులో భాగంగా ముదిగుబ్బ మండలం పొడరాళ్ళపల్లికి చెందిన శ్రీనివాసులు పక్ష వాతం వ్యాధితో అనంతపురం ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న విషయం తెలుసుకున్న గోనుగుంట్ల అక్కడకు వెళ్ళి రూ.20వేల ఆర్థిక సాయం చేశారు. అక్కడ ఆయనకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. శ్రీనివాసులు త్వరలో కోలుకుంటారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

వినాయక చవితి సందర్భంగా రక్తదాన శిభిరం

రామగిరి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రక్తదానం చేస్తున్న దృశ్యం

రామగిరి మండల వినాయక చవితి పండుగ సందర్భంగా రక్త బంధం సొసైటీ ఆధ్వర్యంలో రామగిరి యూనిక్ స్టార్ యూత్ సహకారంతో దాదాపు 50 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ రక్తాన్ని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న కిడ్నీ బాధితులకు, తలసీమియా చిన్నారులకు అందించారు. ఈ రక్తదాన కార్యక్రరకామినకి గ్రామప్రజలంతా సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేస్తామని ఈ సందర్భంగా గ్రామ యువకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రక్తబంధంసొసైటీ సభ్యులు కన్నా వెంకటేష్ నరేష్ రామాంజినేయులు, నాగభూషణ, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

రైలుకిందపడి యువకుడు మృతి

ముదిగుబ్బ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

భార్గవ్ (ఫైల్‌ఫోటో)

క్షణికావేశంలో భార్గవ్ (28) అనే యువకుడు రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. ముది గుబ్బలో ఎస్‌డిఆర్‌ఆర్ కళాశాలలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న వెంకటరాముడుకు ఒక కుమారుడు, ఒక కుమార్తె వున్నారు. కుమారుడు భార్గవ్ అనంతపురంలోని బాలాజీ విద్యాసంస్థలో ఎఒగా పనిచేస్తున్నాడు. అయితే ఏమైందో గాని మంగళ వారం నేషనల్ పార్క్ సమీపంలోని రైల్వేట్రాక్‌పై ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని తండ్రి వెంకటరాముడు తెలిపారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు సంఘటనా స్థలానికి వెళ్లిన బోరున విలపించారు. మృతదేహాన్ని అనంతపురం రైల్వే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుని తండ్రి గత 30 ఏళ్లుగా ముదిగుబ్బ కళాశాలలో పనిచేస్తుండడంతో విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆ కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు. భార్గవ్ మృతదేహాన్ని ముదిగుబ్బకు తరలించనున్నారు.

శ్రీ నెట్టికంటుని సన్నిధిలో అఖండదీపం శాంతి

గుంతకల్లు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో ఏర్పాటు చేసిన అఖండదీపం వినాయకచవితి పండువ రోజు సోమవారం మధ్యాహ్నం శాంతి కావడం అధికారుల విధినిర్వహణ భాధ్యతల పర్యవేక్షణలో లోపంకు నిదర్శనం. భక్తాదులచే సదరు అఖండదీపం వెలుగుకు ప్రత్యేకంగా రూ.25ల రుసుము వసూలుకు ఉపక్రమించడం వరకే భాధ్యతగా ప్రస్తుత అధికారుల విధుల నిర్వహణలో వైఫల్యం చెందారంటూ ఆరోపణలతో భక్తాదులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తూండటం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు తమ తమ కుర్చీలకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరూ భాధ్యతగా తమ వంతు కర్తవ్యంగా భావించి భక్తాదుల మనోభావాలు దెబ్బతినకుండా శ్రీవారి సేవలు భంగకరం కాకుండా విధులను నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని భక్తాదులు డిమాండ్ చేస్తున్నారు. అఖండదీపం శాంతి కాకుండా ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని దేవస్థానం ఆదాయం పట్ల కాకుండా శ్రీవారి సేవలు సామాన్యులకు అందేలా చర్యలు తీసుకుంటే వారి కలయికతో ఆలయం భక్తజన సందోహంలో మరింత రద్దీతో శోభాయమానంగా ఉంటుందని పలువురు భక్తాదులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

దీక్షలో అధిక సంఖ్యలో పాల్గొనండి

అగళి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడు ఆదేశాలతోపాటు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌గుండుమల ఆదేశాల మేరకు బుధవారం 9.30 గంటలకు మండల కేంద్రైన అగళి పోలీస్‌స్టేషన్ సమీపంలో నిర్వహించే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కన్వీనర్ కుమారస్వామి, జడ్పిటిసి ఉమేష్, నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు కెంచు యాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, వెంకటేష్, రాజన్న తదితరులు కోరారు. ఈ రిలే నిరాహార దీక్షను మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులను ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేసి జైల్లో పెట్టారని వెంటనే చంద్రబాబును విడుదల చేయాలని ఈ దీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.

నిమజ్జనంకు పటిష్టంగా భద్రతా ఏర్పాట్లు

-జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

ఎస్‌పి మాధవ రెడ్డి

వినాయక చవితిని పురస్కరించుకొని బుధవారం నిర్వహించుకునే నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డికోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లా వ్యాప్తంగా 2,380 విగ్రహాలు ఏర్పాటు చేశారని, అందులో 1500 విగ్రహాలకుపైగా బుధవారంనిమజ్జం చేయనున్నట్లు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎటువంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాం తంగా నిమజ్జనం జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు. నిమజ్జనం సందర్భంగా ప్రజ లకు ఎలాంటి విఘాతం కలగకుండా తగుజాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఇప్ప టికే పీస్‌కమిటీలు, ఉత్సవ కమిటీల ఆర్గనైజర్‌లు, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పోలీస్ ఫోర్స్ ఏర్పాటు చేశామన్నారు. నిమజ్జనం సమయంలో డిజె సౌండ్ పరిమితికి మించి ఉండరాదని, రంగులు విచ్చలవిడిగా ప్రజలపై పడేలా చల్లరాదని, సాయంత్రం నిమజ్జనం సమయంలో విద్యుత్ కాంతులు ఉండేలా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా కదిరి, హిందూపురం ప్రాంతంలో నిమజ్జనం జరిగే రోజున పట్టిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. నిమజ్జనాల సందర్భంగా అన్యమతాల ఆచారాలను కించపరిచేలా ఎవరూ వ్యవహరించరాదని, ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమంజరిగేలా ప్రజలు సహకరించాలన్నారు.

చంద్రబాబు కోసం టిడిపి నాయకులు పూజలు

అమరాపురం,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త

స్వామి వారికి విశేష పూజల దృశ్యం

మండల కేంద్రంలోని ఈశ్వర దేవాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు చంద్రబాబు నాయుడు జైలు నుండి సత్వరమే విడుదల కావాలని ఈశ్వరునికి విశేష పూజా కార్యక్రమాలను మండళవారం నిర్వ హించారు. అదేవిధంగా స్వామి వారికి అభిషేకం, పంచామృతాభిషేకం, భక్తి శ్రద్ధలతో అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమం నందు మండల కన్వీనర్ గణేష్,మాజి కన్వీనర్ శివరుద్రప్ప,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్,మండల టిడిపి ప్రదాన కార్యదర్శి గౌడనకుంట జయరాం, సీనియర్ టిడిపి నాయకులు నాగోనిపల్లి మంజునాథ్,ఉప్పార్లపల్లి శవకుమార్, రఘు,చంద్రశేఖర్‌గౌడ్, విరపజముద్రం మంజునాథ్,దేవగానాపల్లి మంజు, హనుమంతరాయ, రామచంద్ర,శ్రీనివాస్,ఐటిడిపి నాయకులు,బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, మండలంలోని ముఖ్య టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అదేవిధంగా చిట్నాడు గ్రామంలో గ్రామ పంచాయతీ టిడిపి కన్వీనర్ సన్న ఓబన్న ఆధ్వర్యంలో ఈశ్వరదేవాలయం, ఆంజనేయస్వామి దేవాలయం నందు చంద్రబాబు త్వరగా విడుదల కావాలని విశేష పూజలు చేశారు.

చంద్రబాబు తప్పించుకోలేడు

-నియోజకవర్గం సమన్వయకర్త టిపికావేణు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

అక్రమ కేసుల నుండి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పించుకోలేడని వైకాపా హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్త టిపికావేణు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మ

ప్రజల ముంగిటకే వైద్యం తెచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతోంది
- నగర మేయర్ వసీం

అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో వైద్య సేవలను ప్రజల ముంగిటకే తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 38వ డివిజన్ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష స్వేచ్ఛ కార్యక్రమంలో నగర మేయ ర్ మహ్మద్ వసీం పాల్గొఆన్నరు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో జరుగుతున్న ఇంటింటికీ వెళ్లి ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన పలు ప్రశ్నావళిలను ప్రజల నుంచి అడిగి తెలుసుకునే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష ఒక గొప్ప కార్యక్రమమని ప్రతి ఒక్క రి ఆరోగ్య గురించి వాకబు చేసి, ముందస్తుగానే వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకాలం చుట్టారని పేర్కొన్నారు. జగననన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా 45రోజుల వ్యవధిలో హెల్త్ క్యాంపుల, వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అనంతరం నెల రోజులపాటు వై ద్య శిభిరాలను ఏర్పాటు చేసి ప్రాధ్మికంగా 7 రకాల వైద్య పరీక్ష లు నిర్వహి ంచి అవస రమైన వారికి అర్బన్ హెల్త్ సెంటర్ లలో 64 రకాల పరీక్షలు నిర్వ హించడంతోపాటు 172 రకాల మందులను ఉచి తంగా అంది స్తారని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, ఎంహెచ్ఓ గంగాధర్‌రెడ్డి, వైసీపీ నాయకులు ఖాజా, పద్మ, డాక్టర్ రోహిత్, సచివాలయ ఏఎస్ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

చంద్రబాబుకు అండగా బిసిలు
- ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు

శింగనమల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడుకి అండగా తెలుగుదేశం పార్టీ బిసి నాయకులు దీక్షలు నిర్వహించారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో బాబుకు తోడుగా నియో జకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి బిసి నేతలంతా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరస నాయుడు, టిడిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య మా ట్లాడుతూ.. రాష్ట్రంలో బిసిలకు అండగా తెలుగుదేశం పార్టీ నిలబడిందని, భవిష్యత్తులో కూడా చంద్రబాబునాయుడు బిసిలకు అండగా ఉంటారని పేర్కొన్నారు. అనేక సంక్షేమ పథకాలు బిసిలకు అందించినర ఘనతచ ంద్ర బాబుకు దక్కుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గంజినాగరాజు, గాండ్ల కార్పోరేషన్ అధ్యక్షురాలు విశా లాక్షి, కురువ సాధికార అధ్యక్షులు రమణ, వడ్డే సాధికార కమిటీ అధ్యక్షులు వెంకట్, కుమ్మర సాధికార కమిటీ అధ్యక్షులు పోతులయ్య, ఇల్లూరు రామాంజినేయులు, పుట్లూరు బ్రహ్మ య్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్య క్షులు నాగరాజు, వడ్డెర సాధికార కమిటీ అధ్యక్షులు వన్నూరు, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, పార్టీ కన్వీనర్లు ఎర్రాగప్ప, పాండు, అశోక్, బొగ్గ నారాయ ణస్వామి, వడ్ల రాము, కేశన్న, సి.వెంకటే ష్, చెంద్రాయుడు, నారాయణ స్వామి, కోయగూర పెద్దన్న, శింగనమల గ్రా మ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, దాల్ వీరనారాయణ, ఎరి స్వామి, నల్లప్ప, రాజన్న, ఇల్లూరు గ్రామ కమిటీ అధ్యక్షులు నాగేంద్ర, బొగ్గు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆలం నరసనాయుడు,

చంద్రబాబునాయుడుకి తోడు దీక్షలో వినాయకుడికి పూజ

శింగనమల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న చంద్రబాబుకు తోడు దీక్షలో వినా యక చవితి సందర్భంగా మట్టి వినాయకునికి ద్విసభ్య కమిటీ సభ్యులు ఆల ం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో వైకాపా ఓటమి తప్పదని బాబుకోసం మేము సైతం కరపత్రాల ద్వారా నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక పోస్టులు పంపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు, సుదర్శన్‌నాయుడు, టిడిపి జిల్లా అధి కార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, మండల కన్వీనర్ బాలరంగయ్య, గోరంట్ల మారుతినాయుడు, మాసుల్‌చంద్రమోహన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, ఓబులాపురం శ్రీనివాసు లు, పుట్లూరు బ్రహ్మయ్య, ఎర్రాగ ప్ప, విజయ్ కుమార్, పెరవలి సర్ప ంచు రాజు, చెంద్రాయుడు, కోయ గూర పెద్దన్న, బండి వెంకట నారా యణ, ముంతా వెంకటేష్, నరేంద్ర కుమార్‌యాదవ్, లోలూరు నా రాయణస్వామి, దాల్ వీర నారా య ణ, ఎరిస్వామి, జడేజా, శంకర్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహానికి పూజలు చేస్తున్న టిడిపి నాయకులు

ఆయుష్‌మాన్‌భవ ప్రారంభం
- సిహెచ్‌సి పర్యవరణ అధికారి డా.రమణానాయక్

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రమణానాయక్

మాట్లాడుతున్న డా.రమణానాయక్

శింగనమల,

సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆయుష్‌మాన్ భవ కార్యక్రమానికి మంగళవారం మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెం టర్‌లో పర్యవేక్షణ అధికారి డా.రమణానాయక్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారానికి ఒకసారి ప్రత్యేక వైద్య సేవలను ఆరోగ్యమేళ రూపంలో ప్రజలకు సేవలు అందించబడునని, గర్భవతులకు చి న్న పిల్లలకు, శస్త్ర చికిత్స వైద్య నిపుణులు చెవి, ముక్కు, గొంతు, మాన సిక ఆరోగ్య నిపుణులతో వైద్యం చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో వైద్యులు ప్రవీణ, మానస, చంద్రకళ, రంగ, స్టాఫ్ నర్సులు, రోగులు పాల్గొన్నారు.

కంచిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిజె స్పీకర్స్ పంపిణీ

శింగనమల,

సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని నిదనవాడ గ్రామంలో జడ్పిటిసి దంపతులు కంచిరెడ్డి సుధ, కంచిరెడ్డి భాస్క ర్‌రెడ్డిలు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వారు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గ్రామ లోని యువత కోరిక మేరకు కంచి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25వేలు విలువ చేసే డిజె స్పీకర్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచిరెడ్డి కృష్ణారెడ్డి, కోటేశ్వ ర్‌రెడ్డి, రమేష్ కంచిరెడ్డి, ఈవ్వర్‌రెడ్డి, నిదనవాడ గ్రామ సర్పంచు శ్యాలమ్మ, ఎంపిటిసి సునీత, చిన్నంరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, జి.అమ ర్‌నాథ్‌రెడ్డి, సి.పెద్దిరెడ్డి, ఎస్‌పి.నారాయణరెడ్డి, దివాకర్‌రెడ్డి, రామాం జినే యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్పీకర్లు అందిస్తున్న జడ్పిటిసి వెంకటేష్

ఆకుతోటపల్లి గ్రామ ప్రజలకు 12 వినాయక విగ్రహాలను అందజేసిన గంటల సునీల్ దత్తారెడ్డి

అనంతపురం రూరల్,

సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఆకుతో టపల్లి గ్రామ యూత్ లీడర్,ఎంపిటిసి2 గంటల సునీల్ దత్తారెడ్డి గ్రామ ప్రజలకు రూ.1లక్ష 60 వేలు వెచ్చించి 12 వినాయక విగ్రహాలను పం పిణీ చేసి ఇటు గ్రామంలోని పెద్ద లు, నాయకులు,అటు మం డల వైకాపా నాయకులు గంటల సు నీల్ దత్తారెడ్డిని శభాస్ అంటు అభినందించారు.ఈ సందర్భంగా గంటల సునీల్ దత్తారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు వినాయక చవితి పండుగను సంతోషంగా నిర్వ హించుకోవాలనే ఉద్దేశ్యంతో గత 8 సంవత్సరాలుగా స్వంత ఖర్చులు వెచ్చించి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది రూ.1లక్ష 60 వేలు వెచ్చించి 12 వినాయక విగ్రహాలను పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలకు పంపిణీ చేయడంతో గ్రామంలోని యువకులు,విద్యార్థులు మొదటి రోజు నుంచి వినాయకుని నిమజ్జనం వరకు సంతోషమంగా నిర్వహి ంచుకోవడం జరుతుందన్నారు.ఇలా గ్రామంలోని ప్రజలకు వినాయక విగ్ర హాలను పంపిణీ చేయడం వలన ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు.

గంటల సునీల్ దత్తారెడ్డి ఫోటోను వాడుకోగలరు

అనంతపురంకి సౌత్ ఇండియా ఐకానిక్ టీచర్-2023 పురస్కారం

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

గుంటూరు పట్టణంలోని నెక్ట్స్ జనరేషన్ ఇంట ర్నేషనల్ హై స్కూల్‌లో సౌత్ ఇండియా ఐకానిక్ టీ చర్ అవార్డు 2023 ప్రధానోత్సవ కార్యక్రమం ఘ నంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన అనంతపురం పట్టణానికి చెందిన సివిఆర్. పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పని చే యనున్న కిషోర్‌కుమార్ మండ్లి సౌత్ ఇండ ియా ఐకానిక్ టీచర్ పురస్కారం 2023ను గుంటూరు ఎస్పీ, డిఎస్పీ, ప్రముఖ విద్యా వే త్తల సమక్షంలో అందుకోవడం జరిగింది.

అవార్డును అందుకుంటున్న కిషోర్‌కుమార్ మండ్లి

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

శింగనమల,

సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందని టిడిపి యూత్ నాయకుడు సుధా కర్‌కుమారుడు రిత్విక్ పుట్టిన రోజు సందర్భంగా ప్రాథమి క పాఠశాలలో చదువుతున్న విద్యా ర్థులకు మంగళవారం నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీవేంకటేశ్వర బోర్‌వెల్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

నగరంఓలని రంగస్వామి నగర్‌లో గత 15 ఏళ్లుగా ప్రతి ఏడాది శ్రీవేంకటేశ్వర బోర్‌వెల్స్ అసోషియేషన్, వడ్డెర మిద్ర బృందం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక చవితి ఉత్స వాలు ఘనంగా జరుపుకుం టున్నారు. ఈ క్రమంలోనే సోమ వారం వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన త్రప్యేక పూజా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీవేంకటరమణ బోర్‌వెల్స్, వడ్డెర మిద్ర బృందం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఈ వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బోర్‌వెల్స్ అసోషియేషన్ అధ్యక్షులు పెద్దమారెప్ప, జాయింట్ సెక్రెటరీ సుబ్బిరెడ్డి, ట్రెజ రర్ దళవాయి కుమార్, బాల అంకన్న, మంత్రాలయం వెంకట రాముడులు మాట్లాడారు. గత 15 ఏళ్లుగా భారీ ఎత్తున వినాయక చవితి ఉత్సవాలు జరుపుకు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకీ, చిన్న వెంకటరాముడు, పాపం పల్లి గోవిందు, బాలన్న, బి.రాజా, హరి, కమిటీ సభ్యులు బోర్‌వెల్ అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కౌన్సిలింగ్‌లో విద్యార్థుల పారా మెడికల్ కాలేజీలో సీట్ల భర్తీ

అనంతపురం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టరు బి.దేవి అధ్యక్షతన మం గళవారం కార్యాలయ సమావేశం జరిగిం ది. ఈ సమావేశంలో 11 ప్ర యివేటు పారా మెడికల్ ట్రయి నింగ్ కాలే జీలలో దరఖాస్తు చేసుకున్న విద్యారు థులకు కౌన్సిలింగ్ ద్వారా మెరిట్ ఆధారంగా సీట్ల ను భర్తీ చేశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దేవి మాట్లాడుతూ వివిధ పారామెడికల్ కోర్స్‌ల అడ్మి షన్లు పొందిన విద్యార్థులు మంచి నైపుణ్యంతో విద్యను అభ్యసించాలని కోరా రు. మంచి ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు చెన్నకేశవులు, గిరిజ మనోహర్‌రావు, సూపరింటెండెంట్ విజయ భాస్కర్‌రెడ్డి, రవికాంత్, సురేస్, కమలాకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికేట్లను పరిశీలిస్తున్న డిఎంఅండ్‌హెచ్ఒ బి.దేవి

కక్ష సాధింపు ధోరణితోనే ప్రతిపక్ష పార్టీల అణచివేత
- అధికార పార్టీ నాయకులు, పోలీసులు ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలి - వైకుంఠం ప్రభాకర్‌చౌదరి
- ఏడవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు - దీక్షలో పాల్గొన్న తెలుగు యువత టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

కక్షసాధింపు ధోరణితోనే ప్రతిపక్ష పార్టీలను అణచివేతకు వైసీపీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని వైకుంఠం మధుకర్‌చౌదరి పేర్కొన్నారు. మంగళవారం బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటానికి మేము సైతం రిలే నిరాహార దీక్షలు ఏడవ రోజు కొనసాగాయి. తెలుగు యువల, టిఎన్ఎస్ఎఫ్ నాయ కు లు దీక్షలో పాల్గొన్నారు. అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభా కర్‌చౌదరి కుమారుడు వైకుంఠం మధుకర్‌చౌదరి హాజరై దీక్షకు సంఘీ భావం తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిలే నిరాహార దీక్షలకు జనసేన, కమ్యునిస్టులు, కలిసి రావడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్రంలో ఒక అవినీతి పరుడు.. అవినీతి బురద అందరికీ అంటించాలని చూస్తున్నా డని, ఇది అందరికీ కష్ట సమయమని, కష్టాలు ఎన్నో రోజులు ఉండవని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దుందుబి మోగిస్తుందన్నారు. సిఐ డి కేసులో పసలేదని, కడిగిన ముత్యంలా మాజీ ముఖ్యమంత్రి నారాచం ద్రబాబునాయుడు బయటికి వస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జయనా థ్‌రెడ్డి సుధాకర్ యాదవ్ బొమ్మినేని శివ, కులశేఖర్‌నా యుడు బంగి నాగ, లోక్‌నాథ్‌రెడ్డి, గుత్తా ధనుంజయనాయుడు, లక్ష్మినరసింహా, సరిపూటి శ్రీకా ంత్, వెంకటరామయ్య, నరసింహులు శివ, కప్పల నరేష్ పవన్‌రెడ్డి, రిషి వ ర్ధన్, వినోద్, వరికుటి ప్రత్వి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, మణిరెడ్డి, అనిల్‌కు మార్, మేఘానంద, భాస్కర్, హరీష్‌చౌదరి, తెలుగు మహిళ బుజ్జి పాల్గొన్నారు.

వలువురి సంఘీభావం : బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటానికి మేము సైతం అని పలువురు అర్బన్ టిడిపి శ్రేణులు సంఘీభావం ప్రకటించారు. సీని యర్ నాయకులు సరిపూటి సూర్యనారాయ ణ, మాజీ డిప్యూటీ మేయర్ గం పన్న, తలారి ఆదినారాయణ, మారుతి కుమార్‌గౌడ్, డిష్ నాగరాజు, సరి పూటి రమణ, నటేష్‌చౌదరి, నారాయణ స్వామి యాదవ్, సిమెంట్ పోల న్న, పరిమిరాజారావు, పరంధామ, గోల్ల సుధాకర్‌నాయుడు, గోపాల్ గౌడ్, కడియాల కొండన్న, పోతుల లక్ష్మి నర్సింహులు, బోయపాటి బాలప్ప, గంగ వరం బుజ్జి, వంకదారు వెంకట కృష్ణ, జెయం బాషా, టైలర్ శీన, వన్నూర్, పూల భాషా, సున్నం శ్రీనివాసులు, ఆటో శంకర్, ఇమ్రాన్ కుమార్, తెలు గు మహిళలు విజయ శ్రీరెడ్డి, సంఘం తేజశ్విని, సరళ, జానకి, సరీన, ప ద్మావతి, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, కృష్ణవేణి, వసుందర తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న టీడీపీ నాయకులు

అర్జీదారులకు సేవలను అందించేదుకు సిద్ధంగా ఉన్నాం
- పోలీసులపై అసత్య ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు - చెంచు రమేష్‌పై దాడి సంఘటనలో ఐదుగురిపై కేసు నమోదు - విలేఖరుల సమావేశంలో గుంతకల్లు డిఎస్పీ నరశింగప్ప వెల్లడి

పామిడి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

పోలీస్‌స్టేషన్ ఆశ్రయించే అర్జీదారులకు సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈక్రమంలో పోలీసులపై అస త్య ఆరోపణలు చేస్తే మాత్రం ఉపేక్షించ బోమని కఠిన చర్యలు తప్పవని గుంతకల్లు డిఎస్పీ నరశింగప్ప హెచ్చరించారు. పామిడిలో సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు ప్రత్యారో పణలు చేసుకుని ఒకరిపై దాడికి పాల్పడ్డ ఐదుగురిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు స్థానిక పోలీస్‌స్టేషన్ నందు మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గుంతకల్లు డిఎస్పీ నరశింగప్ప తెలి యజేశారు. గత రెండ్రోజుల క్రితం పామిడిలో కొందరు ఆరోప ణలు ప్రత్యా రోపణలు చేసుకుని విషయంలో నేరం జరిగిందని అందుకు పోలీసులు చర్యలు తీసుకోవటం లేదని అస్యత ఆరోపణలు చేయ టం ఎంతవరకు సమ ంజసమని ప్రశ్నించారు. వాట్సాప్, పేస్‌బుక్, ఇన్‌స్ట్రా గ్రామ్ ఇతరత్ర సోషల్ మీడియాలో ఇష్టారాజ్యంగా పోస్టులు పెడితే ఎలాంటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుం టామని తెలిపారు. వాస్తవాలు తెలుసు కోకుండా అగౌరవ పరచటం, కించపరిచే విధంగా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టే వారిపై కేసులు నమోదు చేస్తామని తదనంతరం వారంతా తీవ్రపరి ణామా లను ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. పామిడికి చెందిన నక్కా సూర్యనారా యణరెడ్డి ఆలియాస్ బట్టి సూరి గార్లదిన్నె మండలం ఎగు వపల్లికి చెందిన చెంచు రమేష్ ఇరువురు వేర్వేరు పార్టీకు చెందిన కార్యక ర్తల ని వీరిరువురూ రాజకీయాల విష యాలపై ఒకరిపై మరొకరు వ్యక్తి గత విమర్శిలు చేసుకుంటూ సోషల్ మీడియా వాట్సాఫ్ గ్రూపుల్లో పోసు లు పెట్టుకున్నారని దీంతో నక్కా సూ ర్య నారా యణరెడ్డి ఆలియాస్ బట్టి సూరి మరి కొంత మందితో కలిసి చెంచు రమేష్‌పై దాడికి పాల్పడి గాయపరచటం జరిగిందన్నారు. జరిగిన సంఘట నపై చెంచు రమేష్ అల్లుడు నాగేస్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నక్కా సూర్యనారాయణరెడ్డి ఆలియాస్ బట్టి సూరి, రూపేంద్రసాయి, నక్కా నారా యణస్వామి, నక్కా చిన్న ఓబుళేసు, నక్కా లోకేష్‌పై కేసు నమోదు చేసి సిఐ రాజశేఖర్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారని అనంతరం కోర్టుకు హాజరు పరుస్తామని డిఎస్పీ నరశింగప్ప వెల్లడించారు. సమావేశంలో సిఐ రాజశేఖర్‌రెడ్డి, ఏఎస్ఐ వలి, హెడ్‌కానిస్టేబుల్ ఇజ్రాయిల్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్పీ నరశింగప్ప,

వాడవాడల వినాయకుని విగ్రహాలు - వైభవంగా వినాయకచవితి ఉత్సవాలు

పామిడి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

వినాయకచవితి పండుగను పురష్కరించుకుని పట్టణం, రూరల్ ప్రాంతా ల్లోని వాడవాడల వినాయకుని విగ్రహాలు ఏర్పాటయ్యాయి. పలుచోట్ల ఏరా ర్పాటైన వినాయకున్ని దర్శించుకుని పూజలను నిర్వహిస్తూ ప్రసాదాలను స్వీకరి స్తున్న భక్తులతో ఆయాప్రాంతాలు సందడి సందడిగా కనిపించాయి. చిన్న పాటి వినాయకుని విగ్రహాలను, పూజ సామాగ్రిని కొనుగోలు చేయటానికి వచ్చిన ప్రజానికంతో పట్టణం కిటకిటలాడింది. రూరల్ గ్రామాలకు సైతం వినాయకుని విగ్రహాలు తరలిపోవటం గత ఏడాది నెలకొల్పిన విగ్రహాలకంటే ప్రస్తుతం అధికంగానే వినాయకుని విగ్రహాలు ఏర్పాటైనట్లు తెలుస్తోంది. కుల, మతాలకు అతీతంగా వినాయకుని విగ్రహాలను నెలకొల్పిన భక్తులు ప్రత్యేక పూజలను చేపడుతూ వినాయకచవితి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వ హించారు. వివిద రకాలుగా వినాయకుని విగ్రహాలు తయారు కావటం, పలు వేశాదారణలతో ఏర్పాటైన వినాయకుని విగ్రహాలు ప్రత్యేక ప్రత్యేక ఆక ర్షనగా నిలిచాయి. స్థానిక మంజూ థియేటర్ స మీపంలో చాక్లెట్స్‌తో ఏర్పాటైన వినాయ కుని విగ్రహం పలువురిని ఆకట్టు కోవటం గమనార్హం. వినాయకుని విగ్రహాల ఏర్పా టుకు పోలీసుల అనుమతి తప్పనిస రం టూ జిల్లా ఎస్పీ ఇచ్చిన ఆదేశాలతో విగ్ర హాల ఏర్పాటుపై నిర్వాహకులతో సిఐ రాజ శేఖర్‌రెడ్డి సమా వేశాన్ని ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తల ెత్తినా మేమే బాధ్యులమని వారితో ఒప్ప ంద పత్రాలను తీసుకున్నారు. వినాయకుని విగ్రహాలు ఏర్పాటైన ప్రాంతాలను పోలీసులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

చాక్లెట్స్‌తో తయారైన వినాయకుడు

చంద్రబాబుకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే అక్రమ కేసులు
- చంద్రబాబు విడుదల కావాలంటూ శ్రీ అభయాంజనేయ స్వామికి 116 టెంకాయల సమర్పణ

పామిడి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమ ంత్రి చంద్ర బాబుకు రోజురోజుకు పెరుగుతున్న ప్రజా దరణను చూసి ఓర్వలేకనే ఆయ నపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులను బనాయించిందని ఆపార్టీ రాష్ట్ర రైతు విభా గం కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమ ప్రభాక ర్‌చౌదరీ ధ్వజమెత్తారు. చం ద్రబాబు విడుదల కావాలంటూ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు హమాలీ గోపాల్ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు మంగళవారం ప్రత్యే క పూజలు చేపట్టి 116 టెంకాయల సమర్పించారు. కక్ష సాధింపు చర్యలో బాగంగానే వైసీపీ పాలకులు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారని ఆరోపించారు. సుధీర్ఘకాలం రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, స్వర్ణాంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూ ప్రజాసంక్షేమానికి అహర్నిశలు శ్రమించారని ఈక్రమంలో తనకున్న రాజీకాయ పరిజ్ఞానంతో జాతీయ రాజకీయాలను సైతం ప్రభావితం చేసిన మచ్చలేని మహానుభావుడు చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు అక్రమంగా అరెస్టు చేయించిన ప్రభుత్వం ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేసిందని విమర్శి ంచారు. రాబోవు ఎన్ని కల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెబుతారన్నారు. టిడిపి విజయం తద్యమని తద్వార చంద్ర బాబు ముఖ్యమంత్రి అవుతారని ఆశాభా వాన్ని వ్యక్తం చేశారు. టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జింకల రామకృ ష్ణ, శివ, నాయకులు జింకల సంజీవకుమార్, పటాన్ ఖలందర్, రంగనా య కులు, తిమ్మప్ప, సునీల్, నరశింహులు, సుంకప్ప, మల్లికా ర్జున, శ్రీనివా సు లు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అభయాంజనేయస్వామి దేవాల యంలో 116 టెంకాయలను కోడుతున్న దృశ్యం

రాజకీయ కక్షతోనే చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు
టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినేయులు,టిఎన్‌టీయుసి నాయకులు

అనంతపురం రూరల్,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడును రాజకీయ కక్షతోనే అక్రమంగా అరెస్టు చేసి జైలులో ఉంచడం జరిగిందని టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినే యులు,టిఎన్‌టీయుసి,వివిధ అనుబంధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రా ప్తాడు నియోజకవర్గం అనంత రూరల్ మండలం పాపంపేటలో టీఎన్‌టి యుసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి సిఎం డౌన్ డౌన్ అంటు నినాదాలు చేస్తు రోడ్డుపై ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక గజదొంగ,అవినీతి పరుడైన సిఎం జగన్ మచ్చలేని నాయకుడు నారా చంద్రబాబు నాయుడుని రాజకీయంగా ఎదుర్కోలేక రాజకీయ కక్షతో అక్ర మంగా అరెస్టు చేయించడం జరిగిందన్నారు

04ATP19_04ATP19.qxd 19-09-2023 PM 11:55 Page 1

దేశంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేశాం

- రానున్న ఎన్నికల్లో 175 స్థానాలలో వైసీపీ జెండా ఎగురవేస్తాం - పార్టీ బలోపేతమే లక్ష్యంగా కమిటీల నియామకం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

దేశంలోనే ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయని విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98 శాతంపైగా అమలు చేశామని రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు 25 పార్లమెంట్ స్థానాలను విజయకేతనం ఎగుర వేస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అనంతపురం అర్బన్ వైసీపీ అర్బన్ నియోజకవర్గ రూరల్ కన్వీనర్‌గా రాజీవ్ కాలనీకి చెందిన దూదేకుల హుస్సేన్ నియమి తులైన సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆయన మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలమాలలతో సన్మానించారు. మనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ రూరల్ కన్వీనర్‌గా నియమించినందుకు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల పైబడిన పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అనేక కార్యక్రమాలను చేపట్టి ప్రజా విశ్వాసాన్ని చూరగొనిం ద న్నారు. అభివృద్ధి, సంక్షేమమే కాకుండా పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాలలో క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పార్టీ కమిటీల నియామకాలకు వైసీపీ శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే జిల్లా కమిటీలతోపాటు అనుబంధ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగి ంద న్నారు. మరింతగా పార్టీని బలపేతం చేయడంలో భాగంగా క్లస్టర్ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో 5 క్లస్టర్లను ఏర్పాటు చేసి ఇప్పటికే ఐదు మందిని జెసిఎస్ కన్వీనర్లుగా నియమించడం జరిగిం ద న్నారు. జెసిఎస్ కన్వీనర్లకు అనుబంధంగా, పార్టీ కన్వీనర్లను నియమించడం జరుగుతోందని, అందులో భాగంగా అర్బన్ నియోజకవర్గ జెసిఎస్ కన్వీన ర్లుగా రమణారెడ్డి, ఓబుళరెడ్డి, మధుసూధన్‌గౌడ్, తిరువీధుల జగదీష్‌లను అర్బన్‌లో దూదేకుల హుస్సేన్‌ను, రూరల్‌లో పార్టీ కన్వీనర్లుగా నియమి ంచడం జరిగిందన్నారు. అన్ని వర్గాలకు కమిటీ నియామకంలో ప్రాధాన్యత కల్పించడం జరిగిం దన్నారు. 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌కి దక్కుతోందని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో ప్రజా సంక్షేమ అభివృద్ధి ఎజెండాగా రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. నూతనగా కన్వీనర్‌గా నియమితులైన దూదేకుల హుస్సేన్ మాట్లాడుతూ..అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి తన పై నమ్మకం ఉంచి నియో జక వర్గ రూరల్ కన్వీనర్‌గా నియ మించినందుకు కృత జ్ఞతలు తెలియజేస్తూ తనపై ఎమ్మెల్యే ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనన్నారు. రాను న్న ఎన్నికల్లో అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయితీల పరిధిలో వైసీపీ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృ తంగా తీసుకెళ్లి పార్టీ గెలుపుకోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్య క్రమ ంలో జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, వైసీపీ బిసి విభాగం రీజ నల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్, జిల్లా యువజన విభాగం మైనార్టీ విభాగం అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, సైపుల్లా బేగ్, రాజీవ్ కాలనీ, సర్పం చు ఆశాబి, రూరల్ జడ్పిటిసి చంద్ర, వైసీపీ సీనియర్ నేతలు ఉమ్మడి జగన్ మో హన్‌రెడ్డి, మల్లెల వేణుగోపాల్, అంజి, రహీం, దౌలా, ఎంపిటిసి సంధ్య, మహిళా విభాగం నగరాధ్యక్షులు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనంతను సన్మానిస్తున్న కన్వీనర్ హుస్సేన్

పవిత్ర గ్రంథంలా మేనిఫెస్టో అమలు

- జగనన్న పాలనలో అన్ని వర్గాలకు మేలు - గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావిస్తూ ఇచ్చిన ప్రతి హామీని జగన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కోరారు. మంగళవారం మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్రప్రభుత్వ విదా య సలాహాదారులు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కరిస్తూ సంబంధిత అధికారులకు తెలుపుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న పాలనలో పేదల ఇంటి సంక్షేమ పథకాల పంట పండుతోందని సచివాలయాలు, వాలెంటీర్ల వ్యవస్థతో అవినీతి రహిత పాలనను అంది స్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగ నన్న అన్నారు. రోజురోజుకు ప్రభుత్వంపై ప్రజ ల్లో ఆదరణ పెరుగుతోందని, ఆదరణ కోల్పోతున్న టిడిపి వచ్చే ఎన్నికల్లో పోటీల్లో దిగలేక జనసేనపై ఆధారపడుతోందన్నారు. ఎంతమంది కలిసి వచ్చినా వైకాపా విజయాన్ని అడ్డుకో లేరన్నారు. ప్రజల భవిష్యత్తుకు తిరుగు లేని గ్యారెంటీని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వమే అందించగలదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మ నర్శిరామిరెడ్డి, కల్లుమడి సర్పంచు పక్కీరమ్మ, ఎంపిటిసి నల్లప్ప, వైకాపా మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శుభా...అశుభములకు అధిపతి గణపతి

-సత్యసాయి సందేశ ఝురి. - ప్రశాంతి నిలయంలో వినాయక చవితి వేడుకల శోభ

సత్యసాయి బాబా ప్రతిష్టించిన వినాయక విగ్రహం

పూజలు నిర్వహిస్తున్న ఆర్.జె.రత్నాకర్ దంపతులు

సాయిసన్నిధిలో వినాయకచవితి వేడుకలు

సంగీత కచేరి భక్తి గేయాలపనలు చేస్తున్న భక్తులు

పుట్టపర్తి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

శుభా...అశుభములకు అధిపతి గణపతి అని భగవాన్ సత్యసాయి బాబా వారి సందేశ ఝురి అశేష భక్తజన సభికులకు వినిపించారు. మం గళవారం పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో వినాయక చవితి వేడుకలను ప్రారం భించారు. ప్రశాంతి నిలయం ప్రారంభ ద్వారం వద్ద భగవాన్ సత్యసాయి బాబా వారు ప్రతిష్టించిన వినాయకునికి ఆర్.జె.రత్నాకర్ దంపతులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయికుల్వంత్ సభా మందిరం లో బాబా మహాసమాధి వద్ద వినాయక చవితి విశిష్ట కార్యక్రమాలు నిర్వహిం చారు. సాయి విద్యార్థులు రూపొందించిన వివిధ రూపాల్లో కళాత్మ కంగా వినాయకుని ప్రతిమలు బాబా మహాసమాధి వద్ద ఉంచి ప్రార్థించారు. ప్రత్యేక అలంకరణతో రూపదిద్దుకున్న సాయికుల్వంత్ సభామందిరంలో దేశ విదేశీ అశేష భక్తజనం ప్రార్థనలు, సంగీత భక్తి విభావరులునిర్వహించారు. ఈ సంద ర్భంగా సత్యసాయి బాబా వినాయక చవితి వేడుకలకు వినాయకుని విశి ష్టత గురించి అందించిన పూర్వపు సంద శాన్ని తెరపై ప్రదర్శించిభక్తులకు వినిపించారు. శుభా...అశుభములకు గణపతి అధిపతి అని... సర్వులకు శుభములు కల్పించే వాడు గణపతి...సకల జను లకు సర్వ ఐశ్వర్యయ్ ములను కల్పించేవాడరు గణపతి.. తెలివితేటలు నేర్పిం చేవాడు గణపతి, సత్యనిరతి, భక్తి, క్రమశిక్షణ, కర్తవ్యపాలనములు నేర్పునవి విద్య...అటి విద్యను నేర్పేవాడు గణపతి..సర్వులకు పతి అయిన వాడు గణపతి.అనే సత్యసాయి బాబా విశిష్ట సందేశాన్ని భక్తులు ఆలకించి కర తాళ ధ్వనులతో ఆనంద పరవశులయ్యారు. అనంతరం ఉదయం సాయంత్రం సత్యసాయి దివ్యవైభవాన్ని ఆదిదేవుడు వినాయకుని వైభవాన్ని కీర్తిస్తూ సంగీత భక్తిగేయాలపనలు ఆలపించారు. మహామంగళహారతితో మొదటి రోజు వినాయక చవితి వేడుకలను ముగించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసా దాలు పంపిణీ చేశారు.

అయ్యా.. శ్రీ నెట్టికంటయ్యా... " కంచె చేను మేసిందయ్యా "

(మొదటి పేజీ తరువాయి) వారి వద్ద నుండి తాళాలు సేకరించడం తద్వారా ఆయనతో పాటు అర్చక బృందం ఆలయం చేరుకుని వాకిళ్లు తెరవడం నిత్యకృత్యం, కాగా ఎప్పటిలాగే సదరు సెక్యురిటీ గార్డు సదరు ఆనవాయితీలో భాగంగా తలుపులు తెరిచిన వైనంలో అర్చకులు వారి పనిపై వారున్నారన్న నెపంలో గోప్యంగా తన చేతివాటం ప్రదర్శనగా శ్రీవారి ఆదాయంకు గండి కొట్టు తీరులో ఓ హుండీలో 8మార్లుగా చోరీ చేస్తున్న వైనంను సిసి కెమెరాలలో గుర్తించడం కొసమెరుపు. కాగా సదరు చోరీ విషయంలో అధికార యంత్రాంగం తూతూ మంత్రంగా విచారణ దిశగా తమ విధుల నిర్వహణలో నిద్రవస్థలో ఉంటూనే సదరు సెక్యురిటీ గార్డుతో రాజీ మంతనాలు సాగించిన తీరులో లక్షలాది రూపాయలుగా బేరసారాలకు దిగినట్లు విశ్వసనీయ సమాచారంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

దీంతో కసాపురం పోలీసు అధికారులు తమదైనశైలిలో దేవస్థానం అధికారులను దేవస్థానంలోని సిసి కెమెరాలో రికార్డుగా ఉన్న సాక్ష్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదేని లోపాయికారి ఒప్పందాలు బహిర్గతమైతే మీ పట్ల చట్టపరమైన చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించినట్లు తెలిసింది. సోమవారం కసాపురం పోలీస్‌స్టేషన్ ఎస్సై ఇచ్చిన సమాచారం మేరకు సిసి కెమెరా నిఘా కేంద్రాలను పరిశీలించామన్నారు. ఆదివారం తెల్లవారుజామున 3గంటల56నిమిషాల 10సెకెన్లకు సెక్యురిటీ గార్డు కృష్ణారెడ్డితో పాటు అర్చకుడు దేశికాచార్యులు దేవస్థానం గేటు తెరవడం లోనికి రావడం జరిగిందన్నారు. ముఖమండపంలోని ప్రధాన హుండీల ఏర్పాటులోని 17వ హుండీలో 04:16నిమిషాల నుండి 04:35గంటల వరకు 8మార్లు శ్రీవారి ఆదాయంను చోరీకి పాల్పడినట్లు తేటతెల్లమైందన్నారు. సదరు చోరీపై పలువురు అర్చకుల నుండి సమాచారం సేకరిస్తూ విచారణ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం చోరీకి పాల్పడ్డ నిందితుడు సెక్యురిటీ గార్డు విధుల నుండి తొలగింపు చర్యలు చేపట్టామని, అలాగే అతనిపై పోలీసులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు వారు తీసుకో వడం జరుగుతుందని పేర్కొన్నారు. కాగా వారు సిసి కెమెరాల చిత్రీకర ణను పరిశీలిస్తున్న సమయంలో సదరు ముద్దాం ు వారితో ఉండటం, విలేఖరులు బయట వేచిఉన్నట్లు సమాచారంతో అతనిని బయటకు వెళ్లిపోవాలని ఆదేశాల జారీతో అతను వాకిలి వద్ద దాచుకుని నిల్చుని ఉండటం కొసమెరుపు. కాగా సదరు చోరీ సంఘటనపై నిందితుడిగా అతనిని పోలీసులకు అప్పగించక పోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుందని స్థాని కులు గుసగుస లాడుకోవడం విశేషం. ఇదిలా ఉండగా అధికారులు సదరు చోరీ సంఘటన జరిగిన విష యంను గోప్యంగా ఉంచి నిందితుడి వద్ద ఉన్న ఎన్నో యేళ్ల మైత్రీబంధంకు ప్రాధాన్య తనిస్తూ దేవస్థానం ఇఓ, ఎఇఓ అధికారులతో పాటు పలువురు ప్రముఖులు లక్ష లాది రూపాయలు అక్రమార్జన దిశగా రాజీయత్నాలు చేస్తూన్న పనితీరును పసిగట్టిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీస్ అధికారులు తమదైనశైలిలో వారించి ఏదేని అక్రమాలకు పాల్ప డినట్లు తెలిసినా మేము చట్టపరమైన చర్యలతో రాష్ట్ర దేవాదాయశాఖ ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

నిందితుడు చోరీకు పాల్పడిన హుండీ.

ఒకే వార్డెన్‌కు మూడు హాస్టళ్ళ బాధ్యతలు...!

మొదటి పేజీ తరువాయి) అది కూడా హిందూపురం ఏబీసీడబ్ల్యూవో పరిధిలోని నల్లమాడ బీసీ హాస్టల్ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఒకే డివిజన్‌లో పక్కన హాస్టల్స్ వార్డెన్లకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించడానికి అవకాశం ఉన్నప్పటికీ వేరే డివిజ న్లోని వార్డెన్లకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించడం గమనార్హం. అలాగే ఎస్సీ వేల్ఫేర్‌లో గోరంట్ల, కదిరి, అమ రాపురం, కళ్యాణదుర్గం, తాడిపత్రి, కంబదూరు, దిమ్మగుడి హాస్టల్‌కు రెగ్యులర్ వార్డెన్లు లేకపోవడంతో నిబంధనల ప్రకారంగానే పక్కన ఉన్న హాస్టల్స్ వార్డెన్లకే ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఇక బీసీ వేల్ఫేర్‌లో దాదాపు 40 హాస్టల్స్‌కు రెగ్యులర్ వార్డెన్లు లేకపోవడంతో కొన్ని చోట్ల పక్కన హాస్టల్స్ వార్డెన్లకు ఇన్‌చార్జ్ బాధ్య తలు అప్పగించారు. మరికొన్ని చోట్ల మాత్రం దూర ప్రాంతం, వేర్వేరు డివిజన్లలోని వార్డెన్లకు ఇన్‌ఛార్జ్ బాధ్య తలు అప్పగించడం గమనార్హం. వేర్వేరు డివిజన్లలో, దూర ప్రాంతాల్లోని వార్డెన్లకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించడం వలన ఆ వార్డెన్లు ఏ విధంగా హాస్టల్స్‌ను పర్యవేక్షణ చేస్తారో ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించిన అధికారులకే తెలియాలి. కనీసం ఇప్పటికైనా ఆయా సంక్షేమ శాఖల జిల్లా ఉన్నతా ధికారులు స్పందించి మూడు హాస్టల్స్ ఉన్న వార్డెన్‌కు ఒకటి లేదా రెండు హాస్టల్స్ తొలగించి, ఒకే డివిజన్‌లో పక్కన ఉన్న హాస్టల్స్ వార్డన్లకే ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తే హాస్టల్స్‌పై పర్యవేక్షణ బాగా జరుగుతుందని, ఖాళీలు భర్తీకి కూడా చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. అయితే జిల్లా ఉన్నతాధి. కారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

ఆంధ్ర క్రికెట్‌కు శుభావార్త - ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి

కెహెచ్ వీరారెడ్డి

అనంత పురం క్లాక్ట వర్,

ఇళ్ళనిర్మాణాల ప్రగతిపై కలెక్టర్ అసంతృప్తి

- బాధ్యతగా పని చేయాలన్న ఎమ్మెల్యే

పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణపనులపై సచివాలయ సిబ్బంది, హౌసింగ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎఇలు సంబంధిత అధికారులు పని చేస్తున్నప్పటికి తగిన ప్రగతి కనిపించడం లేదని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో సమావేశమందిరం నందు పుట్టపర్తి నియోజ కవర్గంలో ఇళ్ళ నిర్మాన పనుల పురోగతిపై స్థానిక ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, హౌసింగ్ డిఇ నాగరాజుల తోపాటు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో అధికారులు సమిష్టి కృషి చేయాలని, నియోజ కవర్గ పరిధిలో గృహ నిర్మాణాల్లో లక్ష్యం మేరకు పురోగతి చూపిం చకపోతే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతందని హెచ్చరిం చారు. ఇంటి నిర్మాణానికి కావాల్సిన సిమెంట్, స్టీల్, ఇతర వస్తువులలో ఇళ్ళ నిర్మాణాలను బేస్మెంట్ స్థాయిలో ఆర్ఎల్, ఆర్‌సిలో ఉన్న ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవా లన్నారు. నల్లమాడ మండలంలో ఇంజీనింగ్ అసిస్టెంట్‌ల పనితీ రు మెరుగు పరుచుకోవాలని, బిల్లుల ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని, ప్రజలకు విస్తృతంగా నిర్మాణాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

బాధ్యతగా పని చేయండి : ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో తిరిగి గృహ లబ్ధిదారులతో మమేకమై ఇళ్ళనిర్మాణాల్లో పురోగతిపై మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సూచించారు. ఈ నాలుగున్నర యేళ్ళలో కొన్ని వేల కోట్ల రూపాలయతో నియోజక వర్గంనుఅభివృద్ధి పథంలో తీసు కెళ్ళామని, పేదవాడికి నాణ్యమైన గృహా ల అందించడానికి ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థ ద్వారా మీకు అవకాశం కల్పించిందన్నారు. ఇళ్ళు లేని పేదవారిని గుర్తించి వారికి మ్యాపింగ్, రిజిస్ట్రేషన్, జియోటాగ్, బిల్లుల అప్‌లోడ్‌చేయవలసిన బాధ్యత మీపై ఉందన్నారు. వెనుకబడ్డ అమడగూరు మండలంలో ఇళ్ళ నిర్మాణ పనులు ముం దువరుసలో ఉండాలని, కొత్తచెరు వు, బుక్కపట్నం, పుట్టప ర్తిరూరల్, అర్బన్, నల్లమాడ, ఓడిచెరువ ్రమండలాల్లో బిబిఎల్‌లో ఉన్న ఇళ్ళ ను బిఎల్‌కు తీసుకువచ్చే విధంగా ఈ నెల 30వ తేదిలోగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం పిపి రమణారెడ్డి, హౌసింగ్ ఎఇలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

మైనార్టీలతో వైసిపి నేత వేణురెడ్డి ములాఖాత్

హిందూపురం,

సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

వైసిపి నియోజకవర్గం ముఖ్య నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి వ్యూహా త్మకంగా పార్టీ పటిష్టత కోసం ఎత్తులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ముస్లిం మైనార్టీల్లో గట్టి పట్టు వున్న వైసిపిని మరింత బలపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మంగళవారం పట్టణంలోని రహమత్‌పురం తదితర ప్రాంతాల్లో పర్యటించి ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన కీలకనాయకుల నివాసాలకు వెళ్లి ములాఖాత్ అయ్యారు. 15వవార్డులోని అజీజ్ ఆహ్వానం మేరకు ఆయన స్వగృహానికి వెళ్లి తేనేటి విందు స్వీకరించారు. మిలటరీ రిటైర్డ్ ఉద్యోగి అన్వర్‌బాష నివాసానికి వెళ్లి ఆ పరిసర ప్రాంతాల్లో వున్న ముస్లిం పెద్దలతో సమావేశమయ్యారు. ఆటో నగర్‌లో మైనుద్దిన్, పట్టురీలర్ల వ్యాపారి బక్షు, మాజీ ముతవల్లి ప్యారూసాబ్ ఇళ్లకు వెళ్లారు. అదేవిధంగా మరో నాయకుడు రహంతుల్లా స్వగృహానికి వెళ్లి భేటీ అయ్యారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీని గెలిపించేందుకు అనుసరించాల్సిన వాటిపై విస్తృతంగా చర్చించారు. ఈ కా ర్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, వైస్‌చైర్మన్ బజీవుల్లా, డాక్టర్ బాష, ఫారుక్, సానే ముత వల్లి ఖలీం, నాయకులు ఆర్‌కె ఖలీల్, మాజీ కౌన్సిలర్ రవూఫ్, మాజీ ముత వల్లి తలహాఖాన్, బండ్లపల్లి బాబా, హుమయూన్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం నాయకులతో వేణురెడ్డి సమావేశాలు

కొలువుదీరిన గణనాథులు

- దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు

మార్కెట్ మహరాజ్ విగ్రహం వద్ద పూజలు దృశ్యం

శ్రీవల్లభగణపతి

హిందూపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

వినాయకచవితి పండుగ సందర్భంగా హిందూపురం ప్రాంతంలో గణనాథుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. పట్టణంలోని గాంధీసర్కిల్‌లో న్యూ మున్సిపల్‌మార్కెట్ వద్ద శ్రీఅభయసేవాగణపతి సమితి ఆధ్వర్యంలో మార్కెట్‌మహరాజ పేరుతో భారీ విగ్రహాన్ని నెలకొల్పారు. అంతేకాకుండా ప్రతిరోజు భక్తులకు అన్నదానం చేసేలా సౌకర్యం కల్పించడం విశేషం. కమిటీ ప్రతినిధులు నిమ్మకాయల రాము, తదితరులు పర్యవేక్షిస్తున్నారు. కాగా నవీన్‌నిరంజన్, పవన్ అనే భక్తులు 30 వేల రూపాయల విరాళాన్ని త్వరలో నిరి ర్మించనున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం కోసం అందించారు. రాబోయే ఆదివారం నిమజ్జనం కార్యక్రమం వున్న క్రమంలో వాడవాడలా గణనాథుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. శ్రీగరిడిగణేష్, శ్రీవల్లభ గణపతి, బాపూజీనగర్. సూరప్పకట్ట కింద తదితర ప్రాంతాల్లో వినాయకుని విగ్రహాలను భారీగా పోటాపోటీగా ఏర్పాటు చేశారు.

జిల్లా జడ్జి, కలెక్టర్లన్ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ అన్బురాజన్

ఎస్పీకి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా జడ్జి శ్రీనివాస్

ఎస్పీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టరు గౌతమి

అనంతపురం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా జడ్జి శ్రీనివాస్, కలెక్టరు ఎం.గౌతమిలను జిల్లా ఎస్పీ అన్బురాజన్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అం దజేశారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్పీకు జడ్జి కలెక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు.

ఆదరణ చిట్ ఫండ్ సంస్థ బాధితులు సంప్రదించవచ్చు - జిల్లా ఎస్పీ అన్బురాజన్

అనంతపురం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి

ఆదరణ చిట్ ఫండ్ సంస్థ బాధితులు ఎవరైన ఉంటే అనంతపురం టుటౌన్ పోలీసుస్టేషన్‌ను సంప్రదించవచ్చునని ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ తెలిపారు. అనంతపురంలోని టుటౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను కలిసి విషయం తెలియజేయవచ్చునని తెలిపారు. దీంతో పాటు స్పందన సెల్‌ఫోన్ 9392926803కు లేదా తన ఫోన్ నెంబరు 9440796800 నెంబర్లకు సంప్రదించవచ్చునని తెలిపారు. జిల్లాలో ఎక్కడైన మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్‌లు, ఈవ్‌టీచింగ్‌లు, రౌడీల ఆగడాలు జరుగుతున్నట్లు తెలిస్తే తనకు 9440796800 నెంబరుకు సమాచారం పంపాలని ఎస్పీ కోరారు. వివరాలు తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

గణేష్ నిమజ్జనం ప్రశాతంగా జరిగేలా చర్యలు చేపట్టండి - అనంతపురం జిల్లా ఎస్పీ అన్బురాజన్

అనంతపురం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదేశించారు. వినాయక ప్రతిమల ఊరేగింపు మొద లు నిమజ్జనం పూర్తయ్యే వరకు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడాలన్నారు. జిల్లాలో మూడు దశలలో ఈ నెల 20, 22, 26వ తదేఈలలో నిమజ్జనం కార్యక్రమాలుంటాయన్నారు.

గార్లదిన్నె పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

అనంతపురం క్రైం,

సెప్టెంబరు 19, ప్రభాతవార్త

గార్లదిన్నె పోలీసుస్టేషన్‌కు అనంతపురం జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసుస్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలిం చారు. రిసెప్షన్ సెంటరు, లాకప్ గదులను పరిశీలించారు. పిటీషనర్ల పట్ల మర్యాదగా వ్యవహరి ంచాలని, అనవసరంగా ఎవర్నీ పోలీసుస్టేషన్‌కు పిలిపించడం చేయరాదని సూచించారు. గణేష్ నిమజ్జనం, బందోబస్తు ఏర్పాట్లపై ఆరా తీశారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాల న్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల సిఐ అస్రార్‌బాషా, గార్లదిన్నె ఎస్ఐ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె పోలీసుస్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ

సెప్టెంబర్ 19,ప్రభా తవార్త: ఎసిఎల్‌లో రాయలసీమ రాజుల తరుపున అత్యద్భుతంగా అడి కేవలం 17 ఏళ్లకే రెండో ఎడిషన్‌కు ఎమర్జింగ